


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 4 పేజీలు




## నిజామాబాద్ జిల్లాలో

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్






- ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా ఎన్నికల అధికారి
- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, కామరెడ్డి జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాలతో కూడిన కరీంనగర్ శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ నిజామాబాద్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పర్యవేక్షణలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. జిల్లా వ్యాప్తంగా 81 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు పోలింగ్ కేంద్రాలలో ఉదయం 8.00 గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యింది. మొదటి రెండు గంటల వరకు ఒక (మిగతా 2లో)



















# నేత్ర పర్వంగా రథోత్సవం

**సూర్య మోర్తాడ్**

మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మోర్తాడ్ మండలంలోని పలు ఆలయాలలో రథోత్సవాలు నేత్ర పర్వంగా జరిగాయి. శివనామ స్మరణ చేస్తూ భక్తులు స్వామి వారి రథాన్ని లాగుతుంటే మహిళలు మంగళ హారతులతో నిరాజనాలు పలికారు. మోర్తాడ్ శెట్ పల్లి వడ్యాట్ గాండ్లపేట గ్రామాలలోని శివాలయాలలో బుధవారం రాత్రి అత్యంత వైభవో పేతంగా రథోత్సవాలను నిర్వహించారు. మోర్తాడ్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద రాత్రి రథహోమాన్ని నిర్వహించిన వేద పండితులు స్వామివారి ఉత్సవమూర్తులను రథం పై అంతస్తులో(మిగతా 2లో)



## తాండూర్ త్రీలింగ రామేశ్వరాలయం వద్ద

# ఎడ్లబండ్ల ప్రదక్షిణలు

- కార్యక్రమాన్ని తిలకించడానికి వందలాదిగా తరలివచ్చిన భక్తులు

**సూర్య ,నాగిరెడ్డిపేట్**



మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని తాండూర్ గ్రామంలోని త్రీలింగ రామేశ్వరాలయం వద్ద నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా గురువారం సాయంత్రం భక్తులు ఎడ్లబండ్లను, ట్రాక్టర్లను భక్తిశ్రద్ధలతో ఆలయం చుట్టూ తిప్పి తమ తమ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామాలలో ఎడ్లబండ్లు రోజు రోజుకు కనుమరుగవుతున్నందున కొందరు భక్తులు ట్రాక్టర్లను ఆలయం చుట్టూ తిప్పి తమ మొక్కులు (మిగతా 2లో)

# నిజామాబాద్ జిల్లాలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

**(మొదటి పేజీ తరువాయి)**

మోస్తరుగా సాగిన ఓటింగ్, అనంతరం వేగం పుంజుకుంది. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. కాగా, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల ఎస్.ఎఫ్.ఎస్ పాఠశాలలో పోలింగ్ స్టేషన్ నెం 122 లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం కలెక్టర్ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను, పోలింగ్ నిర్వహణ తీరును పరిశీలించారు. మాక్లూర్ మండలం మాదాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల నియోజకవర్గ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన కలెక్టర్, ఓటింగ్ కొనసాగుతున్న తీరును గమనించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వెబ్ కాస్టింగ్ ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలలో నెలకొని ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. పోలింగ్ పూర్తయిన అనంతరం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ బ్యాలెట్ బాక్సులను ప్రత్యేక వాహనాలలో కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు తరలించేలా కలెక్టర్ పర్యవేక్షణ జరిపారు.

### జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు
**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**సూర్య కామరెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లాలో ఏం.ఎల్.సి. ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ సరళిని గురువారం కలెక్టర్ పరిశీలించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల 173 వ పోలింగ్ స్టేషన్ లో కలెక్టర్ తన ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఉదయం పూట ఓటర్లు బారులు తీరి తమ ఓటుహక్కు వినియోగించుకుంటున్నారని తెలిపారు. అనంతరం దోమకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల, ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఓటింగ్ సరళి, ఏర్పాట్లపై ప్రిసైడింగ్, సెక్టోరల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలోని పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బోధన్‌లో దారుణం
## - వివాహితపై పెట్రో మంటలు

**సూర్య బోధన్**



నిజామాబాద్ జిల్లా బోధన్‌లో దారుణం చోటుచేసుకుంది.. రజిత అనే గృహిణి ఒంటిపై పెట్రోల్ మంటలు కలకలం రేపాయి. గురువారం గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది... బోధన్ పట్టణానికి చెందిన సాయితో రేంజల్ మండలం బాగేపల్లి గ్రామానికి చెందిన రజితకు పదిహేను సంవత్సరాల క్రితం పెళ్లి అయింది.. ఇద్దరు కుమారైలు ఉన్నారు. బోధన్‌లోని తన ఇంట్లో ఈనెల 24 న రాత్రి రజిత ఒంటిపై పెట్రోల్ మంటలు చెలరేగడంతో కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన బోధన్ జిల్లా ఆస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ హాస్పిటల్‌కు తరలించారు... కేస్ నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సిఐ వెంకట నారాయణ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందడం ఖాయం
## - ప్రభుత్వ సలహాదారు

**సూర్య- బిక్కనూర్**

పట్టబద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విజయం సాధించడం ఖాయమని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఎన్నికలు ముగిసిన అనంతరం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులకు పట్టభద్రులు ఆకర్షితులై పెద్ద ఎత్తున ఓట్లు వేశారన్నారు. అనంతరం మండల రైతులు భూగర్భ జలాలు అడుగంటాయని చెప్పడంతో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఫోన్ చేసి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని వివరించడంతో ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత సమావేశం ఏర్పాటు చేసి నీటి విడుదల చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, ఎన్నారై సెల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, నాయకులు గాల్ రెడ్డి, తాటిపాముల లింబాద్రి, నరసింహారెడ్డి, సుదర్శన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, విజయ్ గౌడ్, దుంపల మోహన్ రెడ్డి మండలం నాయకులు పాల్గొన్నారు.



# శివాలయాల వద్ద అన్న ప్రసాద వితరణ

**సూర్య రెంజల్**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోనీ శివాలయాల వద్ద అన్న ప్రసాదాలను వితరణ కార్యక్రమాలను అరేయ్ కమిటీ నిర్వాహకులు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలతో భక్తులు భక్తిశ్రద్ధలతో అభిషేకాలను, పూజ కార్యక్రమాలను చేపట్టారు. శివాలయంలో శివలిం గానికి అన్న ప్రసాదంతో అలంకరణ చేపట్టి పూజా కార్యక్రమాలను నిర్వహి ంచారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను చేప ట్టారు. ఆలయాల వద్ద భక్తుల సౌకర్యార్థం మేరకు వసతులను ఏర్పాటు చేశా రు. ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొర్పోల్లో శివపార్వతుల కళ్యాణం
## - మెంగారం,కొర్పోల్లో అన్నదానం - నేడు కుస్తీ పోటీలు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని కోర్పోల్ గ్రామంలో గురువారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించినట్లు గ్రామ పెద్దలు మున్నూరు రవి తెలిపారు.శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలోని హర హర శివాలయంలో ప్రత్యేక పూజల్లో గ్రామస్తులు పాల్గొన్నారు.లింగంపేట్ కృష్ణ పంతులు వెంకటేశ్వర ఆలయంలో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. మండలంలోని మెంగారం గ్రామంలో శ్రీశైల శ్రీ మల్లికార్జున జ్యోతిర్లింగ శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని కమ్మరి లక్ష్మీనారాయణ ఏర్పాటు చేశారు.నేడు హరిహర శివాలయం ప్రాంతంలో కుస్తీ పోట్లు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ ఉత్సవాల్లో గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు, యువకులు,మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# నేత్ర పర్వంగా రథోత్సవం

**(మొదటి పేజీ తరువాయి)**

వెంచేయింపజేసి హారతి ఇవ్వడంతో రథోత్సవం ప్రారంభమైంది. మార్కెట్ యార్డులోని రథ మంటపం వరకు, అక్కడి నుండి తిరిగి ఆలయం వరకు జరిగిన రథోత్సవంలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వడ్యాట్ గ్రామంలోని శివాలయంలో రాత్రి కళ్యాణం నిర్వహించిన అనంతరం రథోత్సవం లింగోద్భవ కార్యక్రమాలను చేపట్టగా గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గాండ్ల పేట శేట్ పల్లి గ్రామాలలోను రాత్రి వేళలోనే రథోత్సవాలు నిర్వహించారు. విద్యుత్ దీపాలతో కాషాయ పతాకాలతో అనేక రకాల పూలతో అలంకరించిన స్వామి వారి రథాలు భక్తుల శివనామస్మరణలతో సమానంగా వూగుతూ కదలడంతో భక్తుల ఆనందాలకు అవదులు లేకుండా పోయాయి. పెద్ద మొత్తంలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

**- ఉదయమే అన్నదానలు**

ఇదిలా ఉండగా ఆయా గ్రామాలలోని శివాలయాలలో కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలు గురువారం ఉదయమే ప్రారంభం అయ్యాయి. ఆలయాల్లోని శివలింగాలకు అభిషేకం అర్చనల అనంతరం అన్నపూజలు చేపట్టారు. అనంతరం ఉదయమే అన్నదానలు ప్రారంభం చేయడంతో అధికసంఖ్యలో పాల్గొన్న భక్తులు ప్రసాదం స్వీకరించి ఉపవాస దీక్షలు విరమించారు. గాండ్ల పేట శివాలయం జాతీయ రహదారిని ఆనుకుని ఉండటంతో వాహనాలు ఆపుకుని అన్నదానం స్వీకరించారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల అభివృద్ధి కమిటీ లు ఆలయ కమిటీలు పాల్గొన్నాయి.

# తాండూర్ త్రీలింగ రామేశ్వరాలయం వద్ద ఎడ్లబండ్ల ప్రదక్షిణలు.

**(మొదటి పేజీ తరువాయి)**

తీర్చుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం చుట్టూ బండ్లు తిరిగే కార్యక్రమాన్ని చూసేందుకు పరిసరాల మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు వందలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని తిలకించారు.ఈ ఎడ్ల బండ్లు తిరిగే ఉత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై మల్లారెడ్డి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దత్తు, ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వరుస బైక్ చోరీలు..

**సూర్య- నవీపేట్:**

మండల కేంద్రంలో గల సరస్వతి నగర్ లో నివాసముండే నరసింహస్వామి కి చెందిన (హోండా షైన్) బైక్ టీఎస్ 16 ఈఎన్ 9578 ను ఇంటిముందు పార్క్ చేయగా బుధవారం అర్ధరాత్రి ఇంటి ముందు పార్క్ చేసిన బైక్ ను గుర్తుతెలియని ఇద్దరు దుండగులు నరసింహస్వామి బైక్ నుచోరీ చేసినట్లు సీసీ కెమెరాలలో దృశ్యాలు రికార్డు అయ్యాయి. అంతకు ముందు ఇతర బైక్ ను దొంగిలించేందుకు ప్రయత్నించగా సాధ్యపడక పోవడంతో నరసింహస్వామి బైకులు ఎత్తుకెళ్లారు. ఈనెల 21న కూరగాయల మార్కెట్ కు వచ్చిన దూపల్లి గ్రామానికి చెందిన సాయిలు బైక్ చోరీకి గురైంది. వరుస దొంగతనాలు పోలీసులకు సవాల్ గా మారాయి. ఈ చోరీల నేపథ్యంలో ద్విచక్ర వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్
## - ఉపాధ్యాయ 88.23,శాతం - పట్టభద్రుల 83.39 శాతం పోలింగ్

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలో గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. ఉమ్మడి అదిలాబాద్, నిజాంబాద్, కరీంనగర్,మెదక్ జిల్లా పరిధి పట్టభద్రుల, ఉపాధ్యాయ స్థానానికి నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు లింగంపేట్ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఏ విధంగా జరుగుతున్నాయని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ లింగంపేట్ కు వచ్చి కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయ 88.23 శాతం,పట్టభద్రుల ఎమ్మెల్సీ 83.39 శాతం పోలింగ్ అయినట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు.పట్టభద్రులు, ఉపాధ్యాయులు,తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి.

# నాగిరెడ్డిపేటలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

## - 82.8 శాతం పోలింగ్ నమోదు

## - పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎల్లారెడ్డి డీఎస్పీ

**సూర్య ,నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని గోపాల్ పేట్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో గురువారం నిర్వహించిన పట్టభద్రులు , ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. మండలంలోని పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో



82.8 శాతం పోలింగ్ నమోదైనట్టు ఎన్నికల ప్రెసిడింగ్ అధికారి శ్రీహిత్ తెలిపారు. మండలంలో 350 మంది పట్టభద్రులు ఓటర్లు ఉండగా అందులో 290 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్టు ఆయన తెలిపారు.అందులో పట్టభద్రులైన 228 మంది పురుషులు, 62 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్టు ఆయన తెలిపారు. అలాగే మండల కేంద్రంలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 95 శాతం పోలింగ్ నమోదైనట్టు ఎన్నికల ప్రెసిడింగ్ అధికారి శ్రీహిత్ తెలిపారు. మండలంలో 21 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా అందులో 20 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో 15 మంది పురుషులు, 5 గురు మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్టు ఎన్నికల అధికారి తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను అధికారులు కట్టుదిట్టమైన భద్రత మధ్య కరీంనగర్ కౌంటింగ్ కేంద్రానికి తరలించారు. మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు పరిశీలించారు. ఆయన వెంట స్థానిక ఎస్సై మల్లారెడ్డి ఉన్నారు.





## నేత్రపర్వంగా మల్లికార్జున స్వామి కళ్యాణ మహొత్సవం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ అటవీ ప్రాంతంలో ఉన్న మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవాలలో భాగంగా గురువారం స్వామి వారి కళ్యాణ మహొత్సవం నేత్రప ర్వంగా కొనసాగింది. ఈ సంద ర్భంగా ఉత్సవమూర్తులను ఊరేగి ంపుగా తీసుకువచ్చి ఆలయ ప్రాంగ ణంలో కళ్యాణ మహొత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అగ్నిగుండాలలో నడుస్తూ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామం నుండే కాకుండా వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి వసతి తో పాటు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యాదవ సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ రాంరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని మోతే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏలేటి రాంరెడ్డి,మాజీ జెడ్పిటిసి శ్రీలత సంతోష్ రెడ్డిలను గురువారం లింగంపేట్ కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. రాంరెడ్డి తల్లి ఏలేటి భాగవ్వ ఈనెల ఆదివారం మరణించడంతో గురువారం దశదినకర్మ చేశారు. ఈ కార్య క్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సిద్ధరామిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,టీపీసీసీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీ యొద్దిన్,లక్ష్మారెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, వంజరి ల్లమయ్య,నిజ్జన విఠల్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## సీనియర్ న్యాయవాది ఎల్లయ్య మృతికి సంతాపం తెలిపిన బార్ అసోసియేషన్

**సూర్య ఇందూర్**



బోధన్ బార్ అసోసియేషన్ సీని యర్ న్యాయవాది కంటే యెల్లయ్య మృతి చాలా బాధాకరమని నిజా మాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అన్నారు.జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్ లో నిర్వహించిన సంతాప సమావేశంలో ఆయన మాట్లాడారు. బోధన్ ప్రాంత రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పూర్వ కార్యకర్తగా,బోధన్ శిశు మందిర్ పాఠశాల ప్రబంద్ కారునిగా ఎనలేని సేవలు అందించి సమా జోద్ధరణకు కృషి చేశారని తెలిపారు. జ్యూడిషియల్ ఉద్యోగిగా న్యాయవా దులు న్యాయ సిబ్బందితో స్నేహ పూర్వ కంగా ఉండేవారని పేర్కొన్నారు. అనంతర కాలంలో న్యాయవాది గా న్యాయసేవలు అందించారని కొని యాడారు.యెల్లయ్య జీవితపయనం హిందు సాంప్రదాయాలతో ముడిపడి కొనసాగిందని జగన్ తెలిపారు. సంతాప సూచకంగా న్యాయవాదులు రెండు నిమిషాలు మౌనం వహించారు. తదన ంతరం న్యాయస్థానాల విధులకు దూరంగా ఉండాలని తీర్మాని ంచినట్లు తెలిపారు. సమావేశంలో బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి, బార్ ఉపాధ్యక్షుడు రాజు, కార్యదర్శి దొన్పల్ సురేష్, కోశాధికారి దీపక్ తదితరులు పాల్గొన్నారు

## ఈగ సంజీవరెడ్డిని సన్మానించిన వీరబ్రమ్మేంద్ర ఆలయ కమిటీ

**సూర్య ఇందూర్**



మోపాల్ మండలం బోర్గం గ్రామ విరబ్రమ్మేంద్ర స్వామి ఆలయంలో గురు వారం మహా శివ రాత్రి ని పురస్కరించుకొని కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన ము చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన మాజీ నూడా చైర్మన్, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి దంపతులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కమ్మరి విజయ్, కమలాపూర్ గంగాధర్, కాంచరీ అంజ య్య, గోపి, శాస్త్రి, శివ శంకర్, శ్రీధర్, రాజేశ్వర్, సురేష్, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఈగ నర్సారెడ్డి గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**సూర్య- బిక్కనూర్**



మల్లికార్జున స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి చెప్పారు. గురువారం మండలం లోని తిప్పాపూర్ గ్రామ శివారులో ఉన్న మల్లికార్జున స్వామి కళ్యాణ మహొత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లికార్జున స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్య క్షుడు కుంట లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ధర్మయ్య, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మహేష్, నాయకులు నర్సారెడ్డి, భూమయ్య, ఆలయ కమిటీ సభ్యులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో తమ ఓటు హక్కును కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ గురువారం రోజున సాయంత్రం వినియోగించు కున్నారు.పట్టభద్రుల MLC ఎన్నికల్లో భాగంగా ఈరోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (బాలుర) పోలింగ్ బూత్ నెంబర్ 175 లో ఓటు హక్కు వినియోగించు కున్న కామారెడ్డి మాజీ శాసనసభ్యులు మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాధ్యత గా ప్రతి ఒక్కరు రాజ్యాంగం పట్ల బాధ్యతతో తమ ఓటు హక్కును వినియో గించుకోవాలన్నారు. భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట టిఆర్ఎస్ నాయ కులు మాజీ కౌన్సిలర్లు పిట్ల వేణుగోపాల్, ఉమేష్ యాదవ్, లక్ష్మీనారాయణ, నాయకులు మల్లేష్ యాదవ్,గైని శ్రీనివాస్ గౌడ్, రమేష్, దుబ్బాక ప్రసాద్, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామ శివారులో ఉన్నా మల్లికార్జున స్వామి ఆలయంలో గురువారం నిర్వహించిన కళ్యాణ మహొత్సవానికి మండల బిఆర్ఎస్ నాయకులు హాజరై కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి మాట్లాడుతూ మల్లికార్జున స్వామి దయతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజయ్య, మాజీ సర్పంచ్ రాజయ్య ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు వినియోగించుకున్న మాజీ జెడ్పిటిసి శ్రీలత సంతోష్ రెడ్డి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల మాజీ జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి గురువారం ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్నా రు.ఉమ్మడి అదిలాబాద్, నిజామా బాద్, కరీంనగర్, మెదక్,జిల్లా పరిధిలో పట్టభద్రుల, ఉపాధ్యా య,స్థానాలకు నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ లింగంపేట్ మండలంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేశారు.పట్టభద్రులైన మాజి జెడ్పిటిసి శ్రీలత,సంతోష్ రెడ్డి,వారి కుటుంబ సభ్యులు విజయ,జనార్దన్ రెడ్డిలు మొదటి ప్రాధాన్యత ఓటు వేసారు.

## విద్యుత్ ఘాతంతో పారిశుద్ధ్య కార్మికుల ఇల్లు దగ్ధం..

**సూర్య. బీర్కూర్**

బీర్కూరు మండల కేంద్రంలో గురువారం రోజు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పారిశుద్ధ్య కార్మికుల ఇల్లు దగ్ధమయ్యాయి. స్థానిక ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని బసవేశ్వర ఆలయం పక్కన ఉన్నటువంటి పిడుగు శాంతవ్వ, పిడుగు గంగామని, పిడుగు సాయవ్వకు, చెందిన మూడు ఇల్లు విద్యుత్ ఘాతముతో మంటలు అంటుకున్నాయని మూడు ఇల్లు పూర్తిగా కాలి బూడిద అయ్యాయని తెలిపారు. బాధితులు మధ్యాహ్నం బసవేశ్వర ఆలయంలో సప్త ముగింపు కార్యక్రమానికి వెళ్లగా ఇంట్లో షార్ట్ సర్క్యూట్ ద్వారా పూర్తిగా దగ్ధమయ్యాయని సుమారు 30 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లందని బాధితులు బోరున విలపించారు. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు చుట్టుపక్కల ఉన్న ఇళ్లకు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు. దయచేసి ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని బాధితులు అధికారులకు వేడుకున్నారు.

# విజయోత్సవ ర్యాలీలకు బిజెపి శ్రేణులు సిద్ధం అవ్వండి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సి ఎన్నికల సందర్భంగా నిజామాబాదు అర్బన్ నియోజకవర్గంలో ఓటింగ్ జరుగుతున్నా పోలింగ్ కేంద్రాలను లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ సందర్శించడం జరిగింది. పోలింగ్ కేంద్రాలకు ఓటు హక్కు వినియోగించుకోవడానికి విచేస్తున్న ఉపాధ్యాయులకు, గ్రాడ్యుటర్లకు ఎమ్మెల్యే గారు పోలింగ్ స్లిప్స్ అందించడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు మేధావులు, ఉద్యోగులు, పట్టభద్రులు కాంగ్రెస్



ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పబోతున్నారని అన్నారు ఓటింగ్ సరళి, పోలింగ్ శాతన్ని చుస్తే ఓటర్లు బిజెపి బలపరిచిన అభ్యర్థులకే జై కొట్టినట్లు సాంకేతలు వస్తున్నాయని అన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు, మోసపూరిత హామీలకు, నిరుద్యోగులకు,ఉద్యోగులకు చేసిన మోసానికి మేధావి వర్గం తగిన బుద్ధి చెప్పిందని నమ్ముతున్నాం అన్నారు. నిరుద్యోగుల పక్షాన, ఉపాధ్యాయుల పక్షాన మండలిలో ప్రశ్నించే గొంతుకలు బిజెపి అని తెలంగాణ ప్రజలు బలంగా నమ్ముతున్నారని ధీమా వ్యక్తం చేసారు. మార్చ్ 3వ తేదీన జరగబోయే లెక్కింపులో బిజెపి రెండు ఎమ్మెల్సి స్థానాలలో ఘన విజయం సాధించాబోతుందని అని ధీమా వ్యక్తం చేసారు. బిజెపి శ్రేణులు, కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## అన్న ప్రసాద వితరణ

**సూర్య బోధన్**



శ్రీ ఏకచక్రేశ్వర శివాలయ ఆలయ కమిటీ చైర్మన్ హరి కాంత చారి, ఈవో రాములు మహాశివరాత్రి సందర్భంగా బోధన్ పట్టణంలోని శివాలయంలో ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం మూడు గంటలకు రథయాత్ర ఉత్సాహం ప్రారంభించారు. శివరాత్రి పండుగ పర్వదిన సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శివుని దర్శించుకున్నారు. అలాగే మూడు గంటలకు సాయంత్రం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులు విజయవంతం చేశారని ఆలయ కమిటీ చైర్మన్ అరికాంత చారి, ఈఓ రాములు మరియు దేవాదాయ ధర్మదాయ శాఖ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. బోధన్‌లోని ఏకచక్రేశ్వర శివాలయంలో బోదన్ ఏసిపి శ్రీనివాస్, నిర్మల్ డి.ఇ. హరిచంద్ శివరాత్రి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బందోబస్తును పర్యవేక్షించారు.

## మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు..

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలో గురువారం రోజు ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. బాన్సు వాడ నియోజకవర్గం లోని అత్యధి కంగా బీర్కూరు మండల ములో ఓట్లు పోలయ్యాయని అధికారులు తెలిపారు. బీర్కూరు మండలం కు సంబంధించి 348 ఓట్లకు గాను 298 ఓట్లు పోలయ్యాయని 85% శాతముతో అదే విధంగా ఉపాధ్యాయులకు సంబంధించి 100% శాతం పోలయ్యాయని తెలిపారు. గత 10 రోజుల నుండి వివిధ పార్టీ నాయకులు అభ్యర్థుల తరపున ముమ్మర ప్రచారం నిర్వహించి అభ్యర్థుల గెలుపునకు కృషి చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై రాజశేఖర్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కూతురివివాహంలో మృతి చెందిన బాలచంద్రం కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణానికి చెందిన కుడిచేలా బాలచంద్రన్ గత వారం రోజుల క్రితం ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను గురువారం రోజున కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పరామర్శించారు. బాలచంద్రం తన కూతురు వివాహంలో కీ.శే కుడిక్యాల బాల్ చంద్రం గారు గత వారం రోజుల క్రితం తన కూతురి వివాహం రోజున పెళ్లి పందిరి లోనే గుండెపోటుతో మరణించడంతో ఈరోజు వారి ఇంటికి వెళ్లి కీ.శే బాల్ చంద్రం గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని నింపారు. ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు తని శ్రీనివాస్ గౌడ్ గిరిగింటి లక్ష్మీనారాయణ భూమేష్ యాదవ్ దుబ్బాక ప్రసాద్ భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

### - నవీపేట్ లో 78.39%

**సూర్య- నవీపేట్:**



మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కట్టుదిట్టమైన భద్రత మధ్య గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలో గల ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా 810 మంది ఓటర్లకు గాను 635 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 78.39 శాతం ఓటింగ్ నమోదయింది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాదికాలం పూర్తయిన తర్వాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకంగా మారడంతో ఎలాగైనా గెలిచేందుకు అధికార పార్టీ, ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ తీవ్రంగా కృషి చేశాయి.

**మార్చి 3వ తేదీన ఫలితాలు..**

ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌ను మార్చి 3వ తేదీన నిర్వహించనున్నారు. ఇందుకోసం అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. బ్యాలెన్స్ బాక్స్ లను స్ట్రాంగ్ రూమ్ కు తరలించి గట్టి బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య మాక్లూర్**



మండలంలోని మాదాపూర్ గ్రామ ప్రైమరీ పాఠశాలలో జరిగిన గ్రాడ్యుయేట్,టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం తనిఖీ చేశారు.పోలింగ్ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఓటింగ్ సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు.మండల వ్యాప్తంగా 789 పట్టభద్రుల ఓటర్లకు గాను 629 ఓట్లు పోలింగ్ అవ్వడం జరిగింది.టీచర్ ఎమ్మెల్సీ 79 ఓట్లకు 76 ఓట్లు పోలింగ్ అయ్యాయి .పోలింగ్ కేంద్రంలో సరైన వసతులు లేక ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదురొన్నారు.గ్రాడ్యుయేట్ ఓటర్లు బరులు తీరడంతో ఓటు వేయడానికి 2 గంటల సమయం పట్టింది. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ మాదాపూర్ చేరుకొని ఓటింగ్ తీరును బీజేపి నాయకులకు అడిగి తెలుసుకు న్నారు. నాయకులతో,కార్యకర్తలతో మాట్లాడుతూ గెలుపుపై దీమ వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ అభ్యర్థి.. కాంగ్రెస్ నాయకులు..

**సూర్య రాజంపేట**

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాజంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు జుకంటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాదవరెడ్డి, యూత్ అధ్యక్షుడు కృష్ణరావు, సీనియర్ నాయకుడు కాటికే బాలాజీ, సొసైటీ డైరెక్టర్ వాజీద్ అలీ, న్యూసి అధ్యక్షుడు జామిల్, అంద్యాల సురేష్, యూత్ గ్రామ అధ్యక్షులు ముస్తక్, రహిమత్, షాదుల్, అర్షవర్ధన్, రాంబాబు పాల్గొన్నారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాలతో కూడిన కరీంనగర్ శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల ఎస్.ఎఫ్.ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ నెం 122 లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఓటు వేశారు. ప్రజాస్వామ్య ప్రాముఖ్యతను గుర్తిస్తూ, ఓటు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో మొదటి రెండు గంటలు ముగిసిన సమయానికి (ఉదయం 10 గంటలకు) పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి 9.5 శాతం, ఉపాధ్యాయ నియోజకవర్గంలో 15.97 శాతం పోలింగ్ నమోదయ్యిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్ కొనసాగుతోందని తెలిపారు.

## ఎన్నికల సరళని పరిశీలించిన అధికారులు

**సూర్య- బిక్కనూర్**



పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ఉదయం ఎనిమిది గంటలకు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియను ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి పరిశీలించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సీఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్ర పరిసర ప్రాంతాలలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి పోలింగ్ కేంద్రం వద్ద పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్ర ఆవరణలో వైద్య సిబ్బంది ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. చెదురుమదురు ఘటనలు మినహా మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం ఖాయం

**సూర్య- బిక్కనూర్**



గురువారం జరిగిన పట్టబద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విజయం సాధించడం ఖాయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్ర పరిసర ప్రాంతాలలో పార్టీ నాయకులతో కలిసి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ఒకే సంవత్స రంలో 50 వేల కోయిగా ఉద్యోగాలను చూసి పట్టబద్రులు కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలిపినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, ఎన్నారై సెల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి నాయకులు ఉన్నారు

## ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ

**సూర్య రాజంపేట**




రాజంపేట మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్నటువంటి ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి పరిశీలించారు. నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటన తావు లేకుండా ముందస్తుగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయన వెంట రాజంపేట ఎస్సై పుష్పరాజ్ పోలీస్ సిబ్బంది ఉన్నారు..

## ముగ్గురు పేకాటరాయుళ్ల అరెస్ట్

**సూర్య కమ్మర్ పల్లి**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని మినీ స్టేడియం వద్ద పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను కమ్మర్ పల్లి పోలీసులు పట్టుకొని వారి దగ్గర నుండి నగదు 2580 రూపాయలను స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేయడం జరిగిందని స్థానిక కమ్మర్ పల్లి ఎస్సై జి.అనిల్ రెడ్డి తెలిపారు.